# అవ్వాతాతలకు సీఎం జగన్ భరోసా

- పింఛన్ల పంపిణీలో
ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి

**రాయదుర్గం:** ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము రూ.3 వేలకు పెంచి మాట తప్పని.. మడమ తిప్పని నేతగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి నిరూపించుకున్నారని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. పట్టణంలోని 10, 11, 4 వ వార్డుల్లో ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పలువురు కౌన్సిలర్లతో కలసి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వలంటీర్లతో కలసి కొత్త పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మెట్టు మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏటా రూ.250 పెంచుతూ గత నెల జనవరి నుంచి రూ. 3 వేలు పింఛన్ అందిస్తున్నారన్నారు. టీడీపీ పాలనలో ఎవరైనా చస్తేగాని పింఛన్ అందని పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం అర్హత ఉంటే పార్టీలు, కులమతాలు చూడకుండా పింఛన్లు మంజూరు చేసే పరిస్థితి కనిపిస్తోందన్నారు. జన్మభూమి కమిటీల్లాగా లాంచాలకు ఇక్కడ తావు లేదన్నారు. ఒకటో తేదీ వేకువజామునే ఠంచనుగా ఇంటిగుమ్మం వద్దకే వలంటీర్ వెళ్లి పింఛన్ సొమ్ము అందజేస్తున్నాడన్నారు. చంద్రబాబు పాలనలో మూడు రోజులు పడిగాపులు కాయాల్సి వచ్చేదన్నారు. ఎవరి హయాంలో ఎంత మేలు చేకూరిందో ప్రజలు ఓ సారి ఆలోచించుకోవాలన్నారు. టీడీపీ నాయకులు చెప్పే మోసపూరిత వాగ్ధానాలు నమ్మితే ఇలాంటి సంక్షేమ పథకాలు వదులుకోవాల్సి వస్తుందన్నారు. జగన్ సీఎంగా ఉన్నంత సంక్షేమ పథకాలు కొనసాగుతాన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, కొంతెం దేవ రాజు, తట్టే మంజు, ప్రతాప్, నాయకుడు పొరాళ్ల శివా, కో–ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


వృద్ధురాలికి పింఛన్ సొమ్ము అందజేస్తున్న ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి

**పండుగలా పింఛన్ల పంపిణీ**

**గుమ్మఘట్ట:** మండల వ్యాప్తంగా 15 గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా సాగుతోందని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సురేశ్ బాబు తెలిపారు. 6,324 మంది పింఛన్ లబ్ధిదారులుండగా 3,930 మంది లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును ఇళ్ల వద్దకు వెళ్లి గ్రామ వలంటీర్లు అందించారన్నారు.

**సీఎంకు అండగా ఉంటాం**

**ఉరవకొండ:** దేశంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థ ప్రవేశపెట్టి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లను పంపిణీ చేస్తూ ఆదర్శపాలన కొనసాగిస్తున్నారని ఉరవకొండ ఉప సర్పంచ్ వన్నప్ప అన్నారు. గురువారం స్థానిక ఐదో వార్డులో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పింఛన్ లబ్ధిదారులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సీం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు శీనా, శర్మాస్, అనిల్, వలంటీర్లు వన్నూరస్వామి, సంధ్య, నవీన్, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ‘సీఎం సహాయనిధి’ పేదలకు వరం


లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

**రాయదుర్గం:** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 4, 10వ వార్డుల్లో ఆయన పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, నాయకులు పొరాళ్ల శివా, గొని శ్రీరామిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, ఏటూరి అనిత, పొరాళ్ల గోవిందరాజులు, షబ్బీర్‌తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ శస్త్ర చికిత్సలు చేయించుకున్న పరిమళకు రూ.7.50 లక్షలు, కేనారాయణరెడ్డికి రూ.75 వేలు విలువచేసే సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కారించేందు కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా సీఎం జగన్ ప్రత్యేక చొరవచూపుతున్నారన్నారు. మంచిచేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, కడ్డీపుడి నజీర్, వార్డు ఇన్‌చార్జులు నిజామ్, బషీర్, ఇస్మాహిల్, క్రిష్ణమూర్తి, తిమ్మరాజు పాల్గొన్నారు.


చైర్‌పర్సన్ శిల్పతో కలిసి హౌసింగ్ అధికారులు, కౌన్సిలర్లతో సమీక్షిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

**గృహ నిర్మాణాలు వేగవంతం చేసేలా కృషి చేయాలి**

**రాయదుర్గంటౌన్:** జనన్న లేఅవుట్లలో లబ్ధిదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడంతోపాటు గృహ నిర్మాణాలు వేగవంతం చేసేలా అధికారులు, కౌన్సిలర్లు కృషి చేయాలని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాయంలోని చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప చాంబర్‌లో ఆమెతో కలిసి జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాల పురుగోతి, లబ్ధిదారుల సమస్యలపై హౌసింగ్ కళ్యాణదుర్గం డివిజన్ హెడ్ శైలజ, ఏఈ జయచంద్ర, కౌన్సిలర్లతో సమీక్షించారు. లబ్ధిదారులకు బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. వందశాతం ఇళ్ల పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను చైతన్యపరచాలన్నారు. లేఅవుట్లలో మౌలిక వసతుల కొరత ఏర్పడితే తక్షణం పరిష్కరించే దిశగా అధికారులు, కౌన్సిలర్లు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శారదమ్మ, శ్రీలక్ష్మి, గొని లావణ్య, పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాస రెడ్డి, షబ్బీర్, చన్నవీర, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌చార్జులు పొరాళ్ల శివకుమార్, గోల్డ్ ఇస్మాయిల్, రామాంజనేయులు, నిజాముద్దీన్, దివాకర్, బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరీదేవి ఉత్సవాలు ప్రారంభం



పూజలందుకున్న చౌడేశ్వరీదేవి, ఆలయంలో పూజలు చేస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

**రాయదుర్గంటౌన్:** పట్టణంలోని నేసేపేటలో చౌడేశ్వరీదేవి ఉత్సవాలు గురువారం నుంచి భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం తెల్లవారుజాము నుంచి పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. విశేష అలంకరణ, మహామంగళహారతి నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు దేవాలయం నుంచి పాలబావికి వెళ్లి గంగపూజ చేశారు. ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొని ఉపేంద్రరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్ పొరాళ్ల గోవిందరాజులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు తాళ్లకెర వీరభద్రారెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున పంచమ జ్యోతుల ఊరేగింపు నిర్వహించనున్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం

**రాయదుర్గంటౌన్:** పరిసరాల శుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. పట్టణంలోని 9వ వార్డు సీఆర్‌సీ సెంటర్‌లో గురువారం వాష్ (నీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం) కార్యక్రమంపై మెప్మా ఆధ్వర్యంలో సీఆర్ పీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ హాజరై మాట్లాడారు. ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. పరిసరాల శుభ్రత పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. తడి, పొడి, హానికరమైన చెత్తలను వేర్వేరు బుట్టల్లో వేసి మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి ఇచ్చేలా ప్రజలను క్షేత్రస్థాయిలో మరోసారి అవగాహన కలిగించాల్సిన బాధ్యత సీఆర్‌పీలపై ఉంటుందన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శుభ్రత పాటించడంతో పాటు దోమ తెరలు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ నారాయణ రెడ్డి, కౌన్సిలర్లు శారదమ్మ, గొని లావణ్య, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, సీఆర్‌పీలు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

# వైఎస్సార్ సీపీతోనే గ్రామాభివృద్ధి

**బ్రహ్మసముద్రం:** వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. మండలంలోని తిప్పయ్యదొడ్డి గ్రామంలో మండల పరిషత్ నుంచి మంజూరయిన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రభావతి, పార్టీ మండల కన్వీనర్ బసవరాజు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దాసానాయక్ ఏఈ నందకిశోర్, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ నాగలక్ష్మి నాయకులు జిన్నా మల్లి, పాలబండ్ల చంద్రశేకరరెడ్డి, నజీర్, తిమ్మారెడ్డి, మెకానిక్ రాజు, భీంరాజ్ తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

# దేవమ్మ దేవి జాతర పోస్టర్ల విడుదల


పాల్తూరు జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

**ఉరవకొండ:** విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలో ఈ నెల 7న నిర్వహించే దేవమ్మ దేవి గ్రామ జాతర పోస్టర్లను గురువారం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి స్వగ్రామం కొనగొండ్లలో గ్రామస్తులతో కలసి ఆవిష్కరించారు. పాల్తూరు గ్రామస్తులు గ్రామ జాతరకు ఎమ్మెల్సీని ఆహ్వానించారు. బస్సుల రాకపోకలు ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆర్టీసీ డిపో అధికారులు, స్థానిక అధికారులకు ఎమ్మెల్సీ ఫోన్ చేసి ఆదేశించారు. అనంతరం తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు ఎమ్మెల్సీని కోరగా ఎంపీ తలారి రంగయ్యతో చర్చించారు. గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ఎంపీ నిధుల కింద రెండు లక్షల మంజూరుకు ఆమోదించారని తెలపడంతో గ్రామస్తులు ఎంపీ, ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్తూరు గ్రామ నాయకులు మహాలింగ, రామకృష్ణ, సుంకన్న, శ్రీనివాసులు, ఓబుళేసు, రాముడు, షబ్బీర్, బి.టీ శీనా, వన్నూరస్వామి, మారయ్య, గోవిందు, రాజయ్య, ఉరవకొండ మార్కెట్‌యార్డ్ మాజీ చైర్‌పర్సన్ రమణయాదవ్, మాలాపురం కేశన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

**కుందుర్పి:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ఆర్డీటీ లక్ష్యమని ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్, రాష్ట్ర అగ్రి బోర్డు సలహాదారు మల్లారెడ్డి, నాబార్డు జిల్లా మేనేజర్ అనూరాధ అన్నారు. గురువారం మండలంలోని మండలపల్లిలో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన శుద్ధ జల పథకాన్ని వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అప్పిలేపల్లి పంచాయతీలో 160 ఎకరాల్లో నాబార్డు డబ్ల్యూ డీఎఫ్‌ప్రాజెక్ట్ సాయంతో సంస్థ పండ్లమొక్కల పెంపకం, నీటి కుంటలు, చెక్ డ్యాములు, ర్యాక్‌ఫిల్ డ్యాములు నిర్మించామన్నారు. నిజవళ్లి, జంబుగుంపల పంచాయతీ గ్రామాల్లో ఏఎఫ్ ఎకాలజీ పర్యవేక్షణలో వాటర్ షెడ్డు గ్రామంగా రూ.13కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అతావుల్లా, ఎంపీటీసీ కెంచమ్మ, రైతు పెద్దప్పయ్య, సిబ్బంది ఖలీల్, మురళి, వీరభద్రరెడ్డి, శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి

# ఓటరు జాబితా క్షుణ్ణంగా పరిశీలించండి

**కళ్యాణదుర్గం రూరల్/శెట్టూరు/బ్రహ్మసముద్రం:** ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆర్డీఓ రాణి సుస్మిత ఆదేశించారు. కళ్యాణదుర్గంలోని ఆర్డీఓ కార్యాలయంలో గురువారం రూరల్, అర్బన్ బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, తప్పులను సవరించాలన్నారు. దరఖాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను సక్రమంగా జతపరచాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసారెడ్డి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశులు, బీఎల్ఓలు పాల్గొన్నారు. అలాగే శెట్టూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యాప్తంగా ఉన్న బీఎల్ఓలతో ఆర్డీఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఓటరు బాబితాలో అవకతవకలు జరిగితే సంబంధిత బీఎల్ఓల పైచర్యలు ఉంటాయన్నారు. అలాగే బూత్‌లలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, బీఎల్‌క్షలు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ బ్రహ్మసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో ఓటరు జాబిత సవరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వాణిశ్రీ, ఆర్ఐ నాగిరెడ్డి, వీఆర్ఓలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీఓ రాణి సుస్మిత

# అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్యాయత్నం

**కళ్యాణదుర్గం రూరల్:** కడుపునొప్పి తాళలేక ఓ వివాహితఆత్మహత్యాయత్నం చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన హరిజన చిట్టెమ్మ, వన్నూరు స్వామి భార్యాభర్తలు. గత కొద్ది కాలంగా చిట్టెమ్మ కడుపునొప్పితో బాధపడుతుండేది. పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించినా కడుపునొప్పి తగ్గకపోవడంతో గురువారం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలు ప్రశాంత జీవనం గడపాలి

**బొమ్మనహాళ్:** ప్రజల ప్రశాంత జీవనానికి ఎవరైనా భంగం కలిగిస్తే చర్యలు తీసుకంటామని బొమ్మనహాళ్ ఎస్ఐ వి.శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం సాయంత్రం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో ఆయన పర్యటించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా రౌడీయిజం, అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కర్ణాటక మద్యం సరఫరా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

**కంబదూరు:** అక్రమంగా తరలుతున్న కర్ణాటక మద్యాన్ని కంబదూరు పోలీసులు పట్టుకున్నారు. గురువారం మండలంలోని ఓబగానిపల్లి సమీపంలో ఉన్న అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ఎస్ఐ ఆంజనేయులు వాహనాలను తనిఖీ చేస్తుండగా తిమ్మాపురం గ్రామానికి చెందిన ఉప్పర రమేష్ అనే వ్యక్తి కర్ణాటక మద్యాన్ని తీసుకెళ్తుండగా గుర్తించారు. అతడి నుంచి 50 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. కర్ణాటక మద్యం విక్రయిస్తే ఎంతటివారైనా సరే చర్యలు తప్పవన్నారు.

## క్లుప్తంగా

### కుష్టు వ్యాధిపై భయాందోళన వద్దు


గొటుకూరులో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ

**కూడేరు:** కుష్టు వ్యాధి పట్ల భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంఎల్‌హెచ్‌పీ చంద్రకళ అన్నారు. గురువారం మండలంలోని రామచంద్రాపురం, గొటుకూరు పాఠశాలల్లో విద్యార్థులకు కుష్టు వ్యాధిపై వైద్యాధికారులు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ శరీరంపై స్పర్శ లేని మచ్చలుంటే కుష్టు వ్యాధి కావచ్చన్నారు. ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి మందులను వాడితే నయమవుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం భాను, ఆశా వర్కర్ పెద్దక్క, ఉపాధ్యాయులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

### నేడు మండల సమావేశం

**బ్రహ్మసముద్రం:** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దాసానాయక్, ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

### మా నమ్మకం నువ్వే జగన్



మా నమ్మకం నువ్వే జగన్ బోర్డు ఏర్పాటు చేసిన నాయకులు

**బ్రహ్మసముద్రం:** మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో కాలనీ వాసులు వినతి మేరకు రైతు సంఘం మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి నాయకులు ×మా నమ్మకం నువ్వే జగన్ బోర్డు%ను గురువారం ఏర్పాటు చేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ మాలాంటి పేద ప్రజల నమ్మకం సీఎం జగన్‌మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగన్ బోర్డు వద్ద కాలనీ వాసులు , యువత ఫోటోలు దిగుతూ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి .

### సజావుగా మండల సమావేశం


మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాధాస్వామి

**కుందుర్పి:** మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కమలమ్మ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు హాజరై తమ పంచాయతీల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వచ్చే వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు చేపట్టాలని జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ తదితరులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. జంబుగుంపల–బెస్తరపల్లి రోడ్డును ఉపాధి నిధులతో మట్టివేసి వాహన రాకపోకలను పునరుద్ధరించాలని ఆయా గ్రామాల సర్పంచులు మమత, గంగాధర తదితరులు కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకర్,తహసీల్దార్ విజయకుమారి, కోఆప్షన్ సభ్యుడు ముజీ, వైద్యాధికారి అనూష, వైస్ ఎంపీపీలు భీమిరెడ్డి, శ్రీలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

### తహసీల్దార్ బదిలీ

**బొమ్మనహాళ్:** తహసీల్దార్ శ్రీనివాసులు బదిలీ అయ్యారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎక్కువ కాలం పనిచేసిన అధికారులను బదిలీ చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. రెండేళ్ల క్రితం బొమ్మనహాళ్ తహసీల్దార్‌గా శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాకు ఆయనను బదిలీ చేశారు.

### ‘ఆడుదాం ఆంధ్రా’లో కణేకల్లుకు రన్నర్స్ కప్


రన్నర్స్ కప్ సాధించిన కణేకల్లు బాలికల జట్టు

**కణేకల్లు:** ‘ఆడుదాం ఆంధ్రా’ జిల్లాస్థాయి బాలికల క్రికెట్ పోటీల్లో కణేకల్లు మోడల్ స్కూల్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రన్నర్ కప్ సాధించారు. గురువారం అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో శింగనమల జట్టుతో కణేకల్లు జట్టు తలబడింది. తొలుత బ్యాటింగ్ చేసిన శింగనమల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 106 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కణేకల్లు జట్టు 10 ఓవర్లలో 70 పరుగులు చేసి ఆల్ అవుటైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆదినారాయణ, పీడీ రమేష్, గోపాల్‌రెడ్డి తెలిపారు. ‘ఆడుదాం ఆంధ్రా’ ఆటల, పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థినులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని రన్నర్స్‌గా నిలవడంతో ప్రిన్సిపాల్, పీడీలు అభినందించారు.

### మడివాల మాచిదేవ జయంతి


మల్లాపురం లేఅవుట్‌లో మాచిదేవ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పిస్తున్న రజకులు

**రాయదుర్గంటౌన్:** పట్టణంలోని మల్లాపురం లేఅవుట్‌లో గురువారం రజకుల ఆరాధ్యదైవం వీరగణాచారి మడివాల మాచిదేవ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆర్ఆర్ఎస్ అధ్యక్షుడు వీరేష్ ఆధ్వర్యంలో రజకులు హాజరై మడివాల మాచిదేవ చిత్రపటానికి నివాళులర్పించారు. వీరేష్ మాట్లాడుతూ గ్రామ, మండలస్థాయిలో రజకులంతా ఏకమై హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లలను గొప్ప చదువులు చదివించాలన్నారు. కార్యక్రమంలో తిప్పేస్వామి, మెచ్చిరి శివశంకర్, వన్నూరుస్వామి, చిన్న బీమా, రమేష్, నాగరాజు, గోవిందవాడ తిప్పేస్వామి, నాగేష్, రమేష్, సిద్దేశ్ తదితరులు పాల్గొన్నారు.

### కల్లుదేవరహళ్లిలో..


వేడుకల్లో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

**బొమ్మనహాళ్:** మండలంలోని కల్లుదేవనహళ్లిలో రజకుల ఆరాధ్యదైవం మడవాల మాచిదేవ జయంతి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. గ్రామం నడిబొడ్డున స్వామివారి చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి హాజరై పూజలు చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేష్, కోఆప్షన్ మెంబర్ మాబుసాబ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, లోకేష్, యోగేశ్వర్‌రెడ్డి, పయ్యావుల సత్యన్న, పరమేశ్వర, జి.ఎం నాయుడు, కృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

### ‘రోడ్డు నిబంధనలు పాటించాలి’

**కూడేరు:** రోడ్డు నిబంధనలు పాటిస్తే సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవచ్చని ఆర్టీటీ ఏటీఎల్ నల్లపరెడ్డి సూచించారు. గురువారం కూడేరులోని వైఎస్ రాజశేఖరరెడ్డి సర్కిల్‌లో ఆర్డీటీ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై కళాకారులచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెల్‌ఫోన్లో మాట్లాడుతూ, మద్యం సేవించి, అతి వేగంగా వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలను కళాకారులు నాటక రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఏటీఎల్, ఏఎస్ఐ రామానాయుడు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. ఆటో డ్రైవర్లు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, సూచించారు. కార్యక్రమంలో సీఓ సిద్దప్ప, పోలీసు సిబ్బంది, కళాకారులు పాల్గొన్నారు.


### సర్మస్ హుసేనీ దర్గాలో ఫాతేహాలు

**బొమ్మనహాళ్:** ప్రసిద్ధి చెందిన దర్గాహొన్నూరు సర్మస్ హుసేనీ స్వామి దర్గాలో గురువారం ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. స్వామి దర్శనార్థం ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దర్గా పెద్దలు ఉదయం స్వామి సమాధికి గంధం పూసి నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక ఫాతేహాలు, ప్రార్థనలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్గా ఆవరణలో కందూరీలు చేశారు.

### త్రుటిలో తప్పిన ప్రమాదం

**ఉరవకొండ:** పట్టణానికి చెందిన వాణి ప్రవేట్ స్కూల్ బస్సుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. గురువారం పాఠశాల ముగియగానే విద్యార్థుల ను బస్సులో ఇళ్లకు తీసుకెళుతుండగా శివరామిరెడ్డి కాలనీ సమీపంలోని మసీదు వద్ద రివర్స్ వేసే సమయంలో బ్రేక్ పనిచేయలేదు. దీంతో బస్సు వెనుక వైపు ఉన్న గుంతలో ఇరుక్కుపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 10 మంది విద్యార్థులున్నారు. విద్యార్థులు క్షేమంగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

### గంగవరం వీఆర్ఏ మృతి


హనుమంతప్ప(ఫైల్)

**బెళుగుప్ప:** మండలంలోని గంగవరం వీఆర్ఏ హనుమంతప్ప(55) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న మండల రెవిన్యూ ఉద్యోగులు గ్రామానికి వెళ్లి వీఆర్ఏ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరఫున రూ.25,000ను దహన సంస్కారాలకు ఆర్ఐ శివప్రసాద్ శర్మ, వీఆర్ఓలు నాగేష్, ఎర్రిస్వామి తదితరులు వీఆర్ఏ భార్య అంజినమ్మకు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు రామసాగరం వి.ఎర్రిస్వామి, ఓబుళప్ప, అంకంపల్లి మహేంద్ర, మహేష్, హరినాథ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.